ప్రతిపక్షం

www.prathipaksham.in

సోమవారం 03.11.2025

Published From Hyderabad

@prathipaksham

prathipaksham tv telugu

ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి ప్రాధాన్యం

జూబ్లీ హిల్స్ ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రతిపక్షం, సిటి బ్యూరో, నవంబర్ 2 : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా రహమత్ నగర్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్, సంధ్య నగర్, కార్మిక నగర్, వినాయక నగర్, ఎస్ పి ఆర్ హిల్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, చిరు వ్యాపారులు, షాపుల యజమానులను ప్రత్యక్షంగా కలిసి సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరుపై ప్రజలలో మంచి స్పందన కనిపించిందని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి, పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. నవీన్ యదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో రేషన్ కార్డులు, 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఉచిత గ్యాస్ ను ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.